క్లుప్తంగా

24న వ్యాసరచన పోటీలు

తిరుమలగిరి : తిరుమలగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 24న విద్యార్థులకు తుంగతుర్తి నియోజకవర్గ స్థాయి వ్యాస రచన పోటీలు నిర్వహిస్తున్నట్లు ప్రోగ్రాం కన్వీనర్ కందుకూరి నరేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గణతంత్ర భారత దేశంలో బీఆర్ అంబేద్కర్ పాత్రపై వ్యాస రచన పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేస్తామని తెలియజేశారు. పోటీలకు హాజరయ్యే విద్యార్థులు 23వ తేదీలోపు పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

ధ్రువీకరణ పత్రాల అందజేత

అర్వపల్లి : మండల పరిధిలోని కాసర్లపహాడ్ గ్రామ కల్లుగీత సహకార సంఘం నూతన కమిటీకి రాష్ట్ర సహకార ఎన్నికల అథారిటీ అధికారి రవీందర్‌కుమార్ సోమవారం ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. కల్లు గీత కార్మిక సంఘం అధ్యక్షుడిగా బద్దం యాదగిరి, ఉపాధ్యక్షుడిగా ఖమ్మంపాటి సాంబయ్య ధ్రువీకరణ పత్రాలను అందుకున్నారు.

విద్యార్థులకు చెకుముకి టాలెంట్ టెస్టు

తిరుమలగిరి : తిరుమలగిరి మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం చెకుముకి టాలెంట్ టెస్టు నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం దామర శ్రీనివాస్ మాట్లాడారు. విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తి పెంచడానికి ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు.

నర్సరీల్లో మొక్కల పరిశీలన

అర్వపల్లి : హరితహారంలో భాగంగా నర్సరీల్లో పెంచుతున్న మొక్కలను కాపాడాలని ఉపాధిహామీ పథకం ఏపీఓ చిలుక ఉపేందర్ కోరారు. బొల్లంపల్లి వన నర్సరీని సోమవారం ఆయన పరిశీలించారు. మండల వ్యాప్తంగా ఈ విడత హరితహారంలో 1.70 లక్షల మొక్కలను పెంచుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఈసీ నగేష్, పంచాయతీ కార్యదర్శి మాధవిక, వనసేవకులు పాల్గొన్నారు.

నోట్ బుక్స్ అందజేత

మోతె : మండలంలోని బుర్కచర్ల ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు రాఘవాపురం గ్రామానికి చెందిన ఎస్కే చాంద్‌పాషా(ఆర్‌ఎంపీ) రూ. 5 వేల విలువ గల నోట్ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వెంకన్న, ఉపాధ్యాయులు సింహాద్రి, రాము, సురేష్, అరుణ, తదితరులు పాల్గొన్నారు.

లెనిన్‌కు ఘన నివాళి

కోదాడఅర్బన్ : లెనినిజం చిరకాలం వర్ధిల్లుతుందని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వక్కవంతుల కోటేశ్వరరావు అన్నారు. సోమవారం లెనిన్ శత వర్ధంతిని పురస్కరించుకుని లాల్ బంగ్లా వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి పోటు లక్ష్మయ్య, అరుణోదయ జిల్లా అధ్యక్షుడు ఉదయగిరి, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి వి.నర్సింహారావు, పీవైఎల్ జిల్లా కార్యదర్శి రవి, ఇఫ్టూ జిల్లా నాయకులు నాగయ్య, కామళ్ల శ్రీను, సత్యనారాయణరెడ్డి, చంద్రం, మురళీ, కొండలు, ఖాసీం, వీరబాబు పాల్గొన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో నివాళి..

కష్టజీవుల రాజ్యాన్ని నిర్మించిన మహానేత లెనిన్ అని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన లెనిన్ శత వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని లెనిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ములకపల్లి రాములు, సీపీఎం పట్టణ కార్యదర్శి ముత్యాలు, జిల్లా కమిటీ సభ్యులు దే వరం వెంకటరెడ్డి, సత్యనారాయణ, సైదా, రాములు, సూర్యనారాయణ, బ్రహ్మయ్య, స్వరాజ్యం, వీరాంజనేయులు పాల్గొన్నారు.

ఊరూరా శ్రీరామ స్మరణ, శోభాయాత్రలు


భానుపురి : సంతోషిమాత ఆలయంలో పూజల్లో పాల్గొన్న భక్తులు


భానుపురి : సూర్యాపేటలో శోభాయాత్ర..


దురాజ్‌పల్లి : పూజల్లో పాల్గొన్న సంకినేని వెంకటేశ్వర్‌రావు


తుంగతుర్తి రామాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే సామేల్


సూర్యాపేట రూరల్ : బాషానాయక్ తండాలో శోభాయాత్ర..


భానుపురి : సూర్యాపేటలో బైక్ ర్యాలీలో పాల్గొన్న భక్తులు

భానుపురి : అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠను పురస్కరించుకుని సోమవారం సూర్యాపేట పట్టణ వ్యాప్తంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు కొనసాగాయి. ఈ సందర్భంగా భక్తులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక కొత్త బస్టాండ్ వద్ద జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇమ్మడి సోమనర్సయ్య సోమవారం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో సుధాకర్ పీవీసీ అధినేతలు మీలా మహదేవ్, మీలా వాసుదేవ్, జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు మీలా వంశీ, ఉపాధ్యక్షుడు బచ్చు పురుషోత్తం, తిరుమలగిరి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సామ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

జైశ్రీరామ్ ఆకారంలో దీపోత్సవం..

మాజీ కౌన్సిలర్ చలమల్ల సుజాత నరసింహ ఆధ్వర్యంలో పట్టణంలోని బతుకమ్మ చౌరస్తా వద్ద 108 ప్రమిదలతో మహిళలు జైశ్రీరామ్ ఆకారంలో దీపోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు అప్పం శ్రీనివాసరావు, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పూజల్లో పాల్గొన్న సంకినేని..

దురాజ్‌పల్లి : పట్టణంలోని 16వ వార్డు శ్రీరామ్‌నగర్ అభయాంజనేయ స్వామి ఆలయంలో అయోధ్యలో బాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవాన్ని ప్రత్యక్షంగా వీక్షించేందుకు ఎల్‌ఈడీలు ఏర్పాటు చేశారు. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు హాజరై భక్తులతో కలిసి అయోధ్య బాల రాముడి విగ్రహ ప్రతిష్ఠను వీక్షించారు. అలాగే ఆలయంలో పూజలు చేశారు. అనంతరం 34, 36 వార్డుల్లో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆయన వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, 16వ వార్డు కౌన్సిలర్ సలిగంటి సరితవీరేందర్, మాజీ కౌన్సిలర్ రంగినేని లక్ష్మణరావు, బీజేపీ నాయకులు యార్లగడ్డ పాల్గొన్నారు.

ఘనంగా శ్రీరాముడి శోభాయాత్ర..

సూర్యాపేట రూరల్ : పట్టణ పరిధిలోని 13వార్డు గాంధీనగర్, బాషానాయక్ తండాల్లో శ్రీరామ కమిటీ ఆధ్వర్యంలో భక్తులు శోభాయాత్ర నిర్వహించారు.

రామాలయంలో ఎమ్మెల్యే సామేల్ పూజలు

తుంగతుర్తి : మండల కేంద్రంలోని రామాలయంలో సోమవారం నిర్వహించిన పూజల్లో ఎమ్మెల్యే మందుల సామేల్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధకిషన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

పూజలు, శోభాయాత్రలు..

అర్వపల్లి : అయోధ్యలో బాల రాముడి విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా అడివెంలలోని ఆంజనేయస్వామి ఆలయంలో రేఖ చారిటబుల్ ట్రస్టు చైర్‌పర్సన్, జాతీయ టెన్నిస్ క్రీడాకారిణి రేఖ–అగస్త్య దంపతులు, కుంచమర్తి దేవాలయంలో ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీ నర్సయ్యయాదవ్ దంపతులు పూజలు చేశారు. తిమ్మాపురంలోని సూర్యక్షేత్ర ఆవరణలో ఉన్న కార్యసిద్ధి వీరహనుమాన్ ఆలయంలో సీతారాముల కల్యాణోత్సవం జరిపారు.

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని అనంతారంలో కోలాటాలు, భజనలతో భక్తులు శోభాయాత్ర నిర్వహించారు. వేడుకల్లో సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ మామిడి రేవతిపరందాములు, బైరెడ్డి సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


పెన్‌పహాడ్ : అనంతారంలోని ఆలయంలో..


అర్వపల్లిలో శోభాయాత్ర..


అర్వపల్లిలోని దేవాలయంలో పూజలు చేస్తున్న భక్తులు


భానుపురి : సూర్యాపేటలో కొత్తబస్టాండ్ వద్ద అన్నదానం చేస్తున్న ఇమ్మడి సోమనర్సయ్య


తిరుమలగిరిలో అన్నదానం..


ఆత్మకూర్ (ఎస్) : నెమ్మికల్‌లో వివిధ వేషధారణల్లో విద్యార్థులు


నాగారం : ఫణిగిరిలో ర్యాలీ..


మద్దిరాలలో స్వామివారి ఊరేగింపు..


నాగారం : వర్ధమానుకోటలో..


నూతనకల్‌లో పూజలు..


అర్వపల్లి : తిమ్మాపురంలోని సూర్యక్షేత్రంలో..

● శ్రీరామ అక్షరాకృతిలో ప్రదర్శన


అయోధ్యలో శ్రీరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ సందర్భంగా సోమవారం సూర్యాపేటలోని జయ పాఠశాలలో శ్రీరామ అక్షరాకృతిలో కూర్చున్న విద్యార్థులు

బీజేపీ మత రాజకీయాలను తిప్పికొట్టండి

పెన్‌పహాడ్ : బీజేపీ మత రాజకీయాలను తిప్పికొట్టి భారత లౌకిక, ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిధిలోని భక్తాళాపురం గ్రామంలో నిర్వహించిన గ్రామశాఖ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేని విధంగా దేశాన్ని మత ప్రాతిపదికన చీల్చే ప్రయత్నం చేయడం బాధాకరమన్నారు. ప్రజాస్వామిక వాదులు బీజేపీ మత రాజకీయాలను ఖండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోపాల్‌దాస్ శ్రీరాములు, నెమ్మాది పీరయ్య, అడివయ్య, రమేష్, సైదులు, కిరణ్, రామకృష్ణ, నవీన్ పాల్గొన్నారు.

ప్రభుత్వమే భరించాలి

పెన్‌పహాడ్ : ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యుత్ వినియోగాన్ని ప్రభుత్వమే భరించాలని తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు వస్రాం కోరారు. సోమవారం పెన్‌పహాడ్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పాఠశాలలు క్యాటగిరి 2లో ఉన్నందున విద్యుత్‌ను వినియోగించనప్పటికీ అధిక బిల్లులు వస్తున్నాయని అన్నారు. ప్రభుత్వం స్పందించి బిల్లులు చెల్లించాలని కోరారు.

ఎఫ్‌టీఎల్ పరిధిలో రోడ్డు నిర్మిస్తే చర్యలు

ఆత్మకూర్ (ఎస్) : ఆత్మకూరు మండలంలోని చెరువులు, కుంటల వద్ద ఎఫ్‌టీఎల్‌లను ఆక్రమించి రోడ్లు నిర్మిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఇరిగేషన్ డీఈ నగేష్ తెలిపారు. మండల కేంద్రంలోని పెద్ద గుట్టకు వెళ్లేందుకు కేఎస్ఎన్ఆర్ స్టోన్‌క్రషర్ యాజమాన్యం పెద్ద చెరువు ఎఫ్‌టీఎల్‌ను ఆక్రమించి నిర్మించిన రోడ్డుకు అడ్డంగా సోమవారం అధికారులు గుంతలు తవ్వించారు. ఎఫ్‌టీఎల్‌ను ఆక్రమిస్తే చర్యలు తప్పవన్నారు.

26న కోదాడలో నిరసన

కోదాడఅర్బన్ : అధికారంలో ఉన్న మోదీ సర్కార్ అనుసరిస్తున్న రైతాంగ, కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను ఖండిస్తూ జనవరి 26న కోదాడలో నిర్వహించబోయే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ములకలపల్లి రాములు పిలుపునిచ్చారు. సోమవారం కోదాడలోని సుందరయ్య భవన్‌లో జరిగిన కార్మిక, కర్షక ఐక్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సీఐటీయూ నాయకులు బచ్చలకూరి స్వరాజ్యం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, బెల్లంకొండ సత్యనారాయణ, మిట్టగడుపుల ముత్యాలు, దేవర వెంకటరెడ్డి, సైదా, జానయ్య పాల్గొన్నారు.

గోపాలకృష్ణయ్య వర్ధంతి

నడిగూడెం : ఎర్రజెండా వేగు చుక్క గోపాలకృష్ణయ్య అని సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. సోమవారం నడిగూడెం మండల పరిధిలోని కరివిరాల గ్రామంలో సీపీఎం ఆధ్వర్యంలో గోపాలకృష్ణయ్య వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్మారకస్థూపం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు మస్తాన్, కేశగాని భద్రయ్య, రాంరెడ్డి సర్దార్, సతీష్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్, కోటిరెడ్డి నారాయణ, పుల్లమ్మ, పాషా, నజీర్, లాల్, వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రులు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

మునగాల : త్వరలో జరగనున్న ఖమ్మం, వరంగల్, నల్లగొండ జిల్లాల గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు పట్టభద్రులు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని తహసీల్దార్ పి.ఆంజనేయులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 01.11.2020 కంటే ముందు పట్టభద్రులైన గ్రాడ్యుయేట్లు ఫారం –18 దరఖాస్తుకు ఓటరు కార్డు వివరాలు (ఎపిక్ నెం), ఆధార్ కార్డు, డిగ్రీ లేదా డిప్లొమా సర్టిఫికెట్ల జిరాక్స్, మొబైల్ నంబర్, ఈ–మెయిల్ ఐడీ, పాస్ ఫొటో జతపరచి తహసీల్దార్ కార్యాలయంలో ఫిబ్రవరి 6వ తేదీలోగా అందజేయాలని తెలిపారు. ఆన్‌లైన్‌లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు.

భారత్ జోడో న్యాయ యాత్రపై దాడిని ఖండించాలి


భానుపురి : సూర్యాపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

భానుపురి : రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ యాత్రను బీజేపీ నాయకులు అడ్డుకుని దాడి చేయడాన్ని సభ్యసమాజం ఖండించాలని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండీ.అంజద్ అలీ, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం అన్నారు. సోమవారం దాడిని ఖండిస్తూ సూర్యాపేట జిల్లా కేంద్రంలో మాజీమంత్రి, కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి పిలుపుమేరకు కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ సూర్యాపేట మండల అధ్యక్షుడు కోతి గోపాల్ రెడ్డి, పీసీసీ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ చింతమళ్ల రమేష్, పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చెంచల శ్రీనివాస్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన

తిరుమలగిరి : అస్సాంలో రాహుల్‌గాంధీ న్యాయ యాత్రకు అడ్డంకులు సృష్టించి దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేయాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం ఎదుట కొవ్వొత్తులు వెలిగించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు వై.నరేష్, పట్టణ అధ్యక్షుడు పేరాల వీరేష్, జెమ్మిలాల్, బత్తుల శ్రీను, రాపాక సోమేష్, కందుకూరి లక్ష్మయ్య, డానియల్ తదితరులు పాల్గొన్నారు.


తిరుమలగిరిలో గాంధీ విగ్రహం ఎదుట కొవ్వొత్తుల ప్రదర్శనలో పాల్గొన్న నాయకులు

అన్ని తండాలకు రోడ్డు సౌకర్యం కల్పిస్తాం

● ఎమ్మెల్యే మందుల సామేల్

తిరుమలగిరి : నియోజకవర్గంలోని అన్ని తండాలకు రోడ్డు సౌకర్యం కల్పిస్తామని తుంగతుర్తి శాసన సభ్యుడు మందుల సామేల్ అన్నారు. సోమవారం తిరుమలగిరి మండలంలోని ఖోక్యానాయక్ తండా, మర్రికుంట తండాల్లో ఎస్‌టీఎస్‌డీఎఫ్ నిధులతో మంజూరైన బీటీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అన్ని గ్రామాలకు, తండాలకు రోడ్లు వేయిస్తామని అన్నారు. కాంట్రాక్టర్లు నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ నెమురుగొమ్ముల స్నేహలత, జెడ్పీటీసీ దూప టి అంజలి, వైస్ ఎంపీపీ బొడ్డు సుజాత, సర్పంచ్ దేవానాయక్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, పార్టీ మండల అధ్యక్షుడు వై.నరేష్ పాల్గొన్నారు.

అర్వపల్లి : నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణానికి మొదటి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు ఎమ్మెల్యే మందుల సామేలు చెప్పారు. కొమ్మాలలో సోమవారం రాత్రి ఓపెన్‌జిమ్, మర్రిబాయితండాలో కల్వర్టు నిర్మాణాలకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, దరూరి యోగానందచారి, పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, సర్పంచ్ గంగదరి వెంకటమ్మ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోరపాక సత్యం, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు అనురాధకిషన్‌రావు, ఎంపీటీసీ బిక్కునాయక్ పాల్గొన్నారు.


నాగారంలో వాటర్ ప్లాంట్ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

వాటర్ ప్లాంట్ నిర్మాణానికి భూమిపూజ

నాగారం : నాగారం మండల కేంద్రంలో వాటర్ ప్లాంట్ నిర్మాణానికి తుంగతుర్తి శాసన సభ్యుడు మందుల సామేల్ సోమవారం భూమి పూజ చేశారు. నెల రోజుల్లో వాటర్ ప్లాంట్ నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు మంచి నీళ్లు అందించాలని స్థానిక నాయకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్, మహిళా జిల్లా అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధకిషన్‌రావు, నాయకులు కన్నబోయిన వెంకటభిక్షం, పసుపులేటి వెంకట్‌రెడ్డి, మంగదుడ్ల దశరథ, పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

దైవభక్తితో మానసిక ప్రశాంతత

నూతనకల్ : దైవభక్తితో మానసిక ప్రశాంతత కలుగుతుందని ప్రభుత్వ విప్ రామచందర్‌నాయక్, ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. బిక్కుమళ్లలో సోమవారం నిర్వహించిన శ్రీసీతారామాంజనేయ స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవంలో వారు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేడుకల్లో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, చెవిటి వెంకన్న యాదవ్, తిరుమల ప్రగడ అనురాధ, నా గం సుధాకర్‌రెడ్డి, కళ్లెం కృష్ణారెడ్డి, సర్పంచ్ బొల్లెపల్లి అశోక్, రామసాయం అనుఫ్‌రెడ్డి పాల్గొన్నారు.

యాత్రను అడ్డుకోవడం సిగ్గు చేటు

అస్సాం రాష్ట్రంలో రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ యాత్రను బీజేపీ కార్యకర్తలు అడ్డుకోవడం సిగ్గు చేటని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల హక్కులను బీజేపీ కాలరాస్తుందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, తిరుమలప్రగడ అనురాధ, పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి, మహేశ్వరం చంద్రకళవెంకటయ్య, గిరిధర్‌రెడ్డి, ఎంపీటీసీ రమామల్లారెడ్డి, మల్లారెడ్డి, వెంకన్న పాల్గొన్నారు.


నూతనకల్ : పూజల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ రామచందర్‌నాయక్, ఎమ్మెల్యే సామేల్, తదితరులు


తిరుమలగిరి : మర్రికుంట తండాలో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్


అర్వపల్లి : కొమ్మాలలో ఓపెన్‌జిమ్‌కు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మందుల సామేలు

న్యాయవాదులకు క్రీడా పోటీలు

కోదాడఅర్బన్ : క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయని కోదాడ కోర్టు న్యాయమూర్తులు శ్యాంసుందర్, భవ్య పేర్కొన్నారు. రిపబ్లిక్ డేను పురస్కరించుకొని సోమవారం కోదాడ కోర్ట్ హాల్‌లో న్యాయవాదులకు నిర్వహించిన వివిధ క్రీడా పోటీలను వారు ప్రారంభించి మాట్లాడారు. న్యాయవాదులు నిత్యం కక్షిదారులతో వివిధ కేసులలో తలమునకలై ఉండి వారి వ్యక్తిగత జీవితాలకు కూడా సమయం కేటాయించుకోలేని స్థితిలో ఉంటారని అన్నారు. సమయానుకూలంగా క్రీడల్లో పాల్గొనడం వారికి కొంత మనసిక ఉల్లాసాన్ని కలిగిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సాధు శరత్‌బాబు, న్యాయవాదులు కృష్ణయ్య, గట్ల నర్సింహారావు, కుమార్, శ్రీధర్, బాలయ్య, నర్సయ్య, సీతారామరాజు పాల్గొన్నారు.

కోదాడ డివిజన్ ఉద్యోగులకు..

కోదాడఅర్బన్ : కోదాడ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో కోదాడ డివిజన్ స్థాయి ఉద్యోగులకు నిర్వహించిన క్రీడా పోటీలను, మహిళా ఉద్యోగినులకు నిర్వహించిన ముగ్గుల పోటీలను తహసీల్దార్ సాయాగౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరనాయక్, మండల విద్యాధికారి సలీంషరీఫ్, ఆర్ఐ, వ్యాయామ ఉపాధ్యాయులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.